ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 14.01.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత వాతావరణ శాఖ 150వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో మిషన్ మౌసమ్‌ను ప్రారంభించనున్నారు.
2. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నిన్న స్పెయిన్ రాజధాని మాడ్రిడ్ లో ఆ దేశ విదేశాంగ మంత్రి జోస్ మాన్యువల్ అల్బారెస్ తో చర్చలు జరిపారు.
3. రేపు జరగాల్సిన యూజీసీ నెట్ డిసెంబర్ 2024 పరీక్షను National Testing Agency వాయిదా వేసింది.
4. ఖోఖో ప్రపంచ కప్ 2025 పోటీలో భాగంగా గ్రూప్ ఏ మ్యాచ్ లో భారత్ నేపాల్ పై విజయం సాధించింది.

------------------------------------

**PM - MISSION MAUSAM**

భారత వాతావరణ శాఖ 150వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో మిషన్ మౌసమ్‌ను ప్రారంభించనున్నారు. అత్యాధునిక వాతావరణ నిఘా సాంకేతిక వ్యవస్థలను అభివృద్ధి చేయడం ద్వారా దేశాన్ని వాతావరణానికి స్మార్ట్ దేశంగా మార్చడమే ఈ

మిషన్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇది అధిక రిజల్యూషన్ వాతావరణ పరిశీలనలు, రాడార్లు, ఉపగ్రహాలు , అధిక పనితీరు గల కంప్యూటర్‌లను కూడా అమలు చేయడంలో ఉపయోగపడుతుంది. వాతావరణ స్థితిస్థాపకత, వాతావరణ మార్పుల అనుసరణ కోసం IMD విజన్-2047 పత్రాన్ని కూడా ప్రధానమంత్రి విడుదల చేస్తారు.

**NSD**

---------------------------------------

**PREZ - ODISHA COOPERATIVE**

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ గృహ ఆదాయంలో పశువులు కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి బోర్డు, ఒడిశా రాష్ట్ర సహకార పాల ఉత్పత్తిదారుల సమాఖ్య (OMFED) కు చెందిన cow ఇండక్షన్, గిఫ్ట్‌మిల్క్, మార్కెట్ సపోర్టు వంటి కార్యక్రమాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న రాష్ట్రపతి భవన్ నుండి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.... మన దేశంలో అనేక రకాల పశువుల జాతులున్నాయని, ఆ జాతులన్నీ దేశంలోని గొప్ప వ్యవసాయ వారసత్వానికి దోహదపడ్డాయని రాష్ట్రపతి అన్నారు. పశువుల జన్యు పెంపుదల, అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు, విధానపరమైన ప్రయత్నాలు చేపట్టిందని, జంతువుల సంఖ్య, ఆరోగ్యం రెండింటిపై శ్రద్ధ చూపడం ద్వారా, పాలతో సహా ఇతర జంతు ఉత్పత్తుల నాణ్యత మెరుగుపడుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

**NSD**

----------------------

**JAISHANKAR INDO SPANISH**

విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నిన్న స్పెయిన్ రాజధాని మాడ్రిడ్ లో ఆ దేశ విదేశాంగ మంత్రి జోస్ మాన్యువల్ అల్బారెస్ తో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, పట్టణాభివృద్ధి, రైల్వే తదితర రంగాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యంపై చర్చలు జరిపామని డాక్టర్ జైశంకర్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. బలమైన భారత్ - ఐరోపా సమాఖ్య సంబంధాలలో, నమ్మకమైన మధ్యధరా భాగస్వామిగా స్పెయిన్ ను భారత్ అభినందిస్తోందని... క్రీడలు, స్థిరమైన పట్టణాభివృద్ధి ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకాలు చేశాయని డాక్టర్ ఎస్.జై శంకర్ తెలిపారు.

**NSD**

----------------------------------------------

**VP - HARVARD**

భారత దేశం ఒక దేశంగా శాంతి, స్థిరత్వం ప్రపంచ వృద్ధికి అండగా నిలుస్తోందని ఉప రాష్ట్రపతి జగదపీ ధన్కడ్ అన్నారు. న్యూఢిల్లీలోని న్యూయార్క్ విశ్వ విద్యాలయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ... భారతదేశాన్ని ప్రపంత సాంస్కృతిక కేంద్రంగా కొనియాడారు. రెండు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ 8 శాతం వృద్ధితో రెట్టింపైందని ఆయన వివరించారు. ప్రతి రోజు దేశంలో 14 కిలో మీటర్ల ప్రపంచ స్థాయి హైవేలు ఆరో కిలోమీటర్ల రైల్వే  ట్రాక్ ల నిర్మాణం,  ప్రతి సంవత్సరం 23 నగరాల్లో వెయ్యి కిలో మీటర్ల  మెట్రో నెట్ వర్క్ తో పాటు నాలుగు కొత్త విమానాశ్రయాలు ఒక మెట్రో వ్యవస్థ నిర్మాణం జరుగుతుందని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు. యుద్ధంలో దెబ్బ తిన్న ప్రాంతాలలో

భారత పౌరులను, విదేశీ విద్యార్థులను సురక్షితంగా తరలించామని కూడా ఆయన ఈ సందర్భంగా చెప్పారు. మనది అత్యంత పురాతనమైన, శక్తివంతమైన ప్రజాస్వామ్యమని, ప్రపంచంలోని మరే దేశంలోనూ రాజ్యాంగ బద్దంగా అన్ని స్థాయిల్లో ఈ విధమైన ప్రజాస్వామ్యం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

**NSD**

--------------------------------

**PREZ SINGAPORE - INDIA**

సింగపూర్ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగ రత్నం ఈ రోజు నుంచి ఐదు రోజుల పాటు భారత్ లో పర్యటించనున్నారు. ఆయనతో పాటు మంత్రులు, అధికారులు, పార్లమెంట్ సభ్యులతో సహా ఉన్నతస్థాయి బృందం కూడా ఉండనుంది. కాగా సింగపూర్ అధ్యక్షుడిగా ఆయన భారత్ లో పర్యటించడం ఇదే తొలిసారి. పర్యటనలో భాగంగా ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చర్చలు జరుపుతారు. ద్రౌపది ముర్ము ఆయన గౌరవార్థం విందును ఏర్పాటు చేస్తారు. సింగపూర్ అధ్యక్షుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కూడా సమావేశమవుతారు. ఈ నెల 17, 18 తేదీలలో ధర్మన్ షణ్ముగ రత్నం ఒడిశాలో పర్యటిస్తారు.

**NSD**

----------------------------

**PM-AYUSHMAN BHARAT**

ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన అమలుపై ఒడిశా ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ పథకం అందుబాటు ధరలలో అత్యంత నాణ్యమైన ఆరోగ్య భద్రతను కల్పిస్తుందని,

ముఖ్యంగా నారీ శక్తి, ఒడిశాలోని వృద్ధులకు ప్రయోజనం చేకూరుస్తుందని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**NET EXAM - POSTPONED**

రేపు జరగాల్సిన యూజీసీ నెట్ డిసెంబర్ 2024 పరీక్షను జాతీయ పరీక్ష నిర్వహణ సంస్థ (NTA) వాయిదా వేసింది. రేపు జరిగే పొంగల్, మకర సంక్రాంతి, ఇతర పండుగల నేపథ్యంలో అభ్యర్థుల వినతి మేరకు యుజిసి నెట్ పరీక్షను వాయిదా వేయాల్సి వచ్చిందని NTA ఒక ప్రకటనలో తెలిపింది. కొత్త పరీక్ష తేదీని త్వరలో ప్రకటిస్తామని, అలాగే ఎల్లుండి జరగాల్సిన పరీక్ష యధావిధిగా జరుగుతుందని NTA పేర్కొంది.

**NSD**

--------------------------------

**KERALA - MAKARAVILAKKU**

కేరళలోని శబరిమల పుణ్యక్షేత్రంలో ఈరోజు జరగనున్న మకరవిళక్కు ఉత్సవాల సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సన్నిధానం, పంపా, నిలక్కల్ వద్ద 5000 మంది భద్రతా సిబ్బందిని కేరళ పోలీసులు మోహరించారు. 2.5 లక్షల మంది భక్తులు వీక్షించే అవకాశం ఉన్న "మకర జ్యోతి" దర్శనం కోసం పోలీసులతో పాటు, అగ్నిమాపక, రెస్క్యూ డిపార్ట్మెంట్ తో పాటు NDRF సిబ్బందిని కూడా మోహరించారు.

**NSD**

--------------------

**KHO KHO WORLD CUP**

ఖఖో ప్రపంచ కప్ 2025 పోటీలో భాగంగా గత రాత్రి న్యూఢిల్లీలో జరిగిన గ్రూప్ ఏ మ్యాచ్ లో భారత్ 42-37 పాయింట్లతో నేపాల్ పై విజయం సాధించింది. బారత పురుషుల జట్టు నుంచి ఆధిత్య, గన్ పూలే బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ టైటిల్ ను కైవసం చేసుకోగా శివారెడ్డి బెస్ట్ అటాకర్ గా నిలిచారు. టాస్ గెలిచిన ప్రతీక్ వైకర్ సారధ్యంలోని భారత పురుషుల జట్టు తొలి సెషన్ లో 24 పాయింట్లు సాధించి ఆటను ఆరంభించింది. సుబ్రమణి భారత జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు.

**NSD**

-----------------------------

**I&B-EXHIBITION**

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్ త్రివేణి మార్గ్ ఎగ్జిబిషన్ కాంప్లెక్స్ లో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన డిజిటల్ ఎగ్జిబిషన్ నిన్న ప్రారంభమైంది. ఈ ప్రదర్శన 'ప్రజా భాగస్వామ్యం ద్వారా ప్రజా సంక్షేమం' గత దశాబ్దంలో భారత ప్రభుత్వం సాధించిన విజయాలు, కార్యక్రమాలు, విధానాలు, పథకాలను ప్రదర్శిస్తుంది. తొలిరోజు ఈ ఎగ్జిబిషన్‌కు వేలాది మంది తరలివచ్చారని, ఇది వచ్చేనెల 26 వరకు ప్రజల పరిశీలన కోసం ఉచితంగా తెరిచి ఉంచుతామని ఆ శాఖ తెలిపింది. డిజిటల్ ఎగ్జిబిషన్‌తో పాటు, ఉత్తర ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుండి 200 కు పైగా జానపద, శాస్త్రీయ కార్యక్రమాలు కూడా వివిధ వేదికలలో

ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రదర్శిస్తున్నారని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

--------------------

**INDIA - BANGLADESH**

భారతదేశంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక హైకమిషనర్ Md. నురల్ ఇస్లామ్‌ను న్యూఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిన్న పిలిపించింది. ఈ సమావేశంలో, సరిహద్దు వద్ద కంచె ఏర్పాటుతో సహా, భద్రతా చర్యలకు సంబంధించి, భారత్ ఇరు దేశాల ప్రభుత్వాల మధ్య ఉన్న అన్ని ప్రోటోకాల్‌లు, ఒప్పందాలను పాటిస్తున్నట్లు తెలిపింది. అంతకుముందు చేసుకున్న అన్ని ఒప్పందాలను బంగ్లాదేశ్ అమలు చేస్తుందని ఆశిస్తున్నామని, సరిహద్దు నేరాలను ఎదుర్కోవడానికి సహకార విధానాన్ని పాటించనున్నట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది. సరిహద్దు నేర కార్యకలాపాలు, స్మగ్లింగ్, నేరస్థుల తరలింపు, అక్రమ రవాణా వంటి సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించడం ద్వారా నేరరహిత సరిహద్దుగా మార్చడంలో భారత్ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

**NSD**

----------------------

**PM - PONGAL CELEBRATION**

న్యూఢిల్లీలోని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి నివాసంలో జరిగిన పొంగల్ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక

కార్యక్రమాలను కూడా ప్రధానమంత్రి వీక్షించారు. ఈ వేడుకలో బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు, సినీ నటుడు చిరంజీవి  హాజరయ్యారు.

**NSD**

-----------------------

**SHUKLA MP-I**

**14.01.2025**

**PM - MISSION MAUSAM**

Prime Minister Narendra Modi will launch Mission Mausam in New Delhi today with the goal of making the country a weather-ready and climate-smart nation. Mr. Modi will launch this mission during the celebrations of 150th Foundation Day of India Meteorological Department (IMD) at Bharat Mandapam. He will also address the gathering on the occasion. More from our correspondent:

**(V/C - DIPENDRA/BHANU)**

***The Mission Mausam aims to achieve its target by developing cutting-edge weather surveillance technologies and systems. The initiative will implement high-resolution atmospheric observations, next-generation radars and satellites, and high-performance computers. It will also focus on improving the understanding of weather and climate processes and providing air quality data, which will help in strategizing weather management and intervention in the long run. During the event, Prime Minister Modi will also release the IMD Vision-2047 document for weather resilience and climate change adaptation. It includes plans for weather forecasting, weather management, and climate change mitigation. A series of events, activities and workshops have been organised to showcase IMD's achievements during the past 150 years. The celebrations will highlight IMD's role in climate resilience and its contributions in providing critical weather and climate services. With Dipendra Kumar, Bhanu Pratap Singh, Akashvani News Delhi.***

**CB/DIPENDRA/0348**

**SHUKLA MP-I**

**14.01.2025**
**VP - HARVARD**

Vice President Jagdeep Dhankhar has said that India as a nation, stands for peace, stability, and global growth. Addressing the Students and Faculty Members of New York University in New Delhi, Mr Dhankhar hailed India as the cultural centre of the world. He highlighted the country's two trillion dollar economy has doubled with 8 percent growth. Mr Dhankhar underscored that 14 kilometres of world-class highways and 6 kilometres of railway tracks are being added daily.

The Vice President also noted that every year four new airports have been added and one metro system, with 1000-kilometre metro network across 23 cities. He said that India has been the first responder in crises like earthquakes or COVID and the country safeguarded 1.3 billion people while assisting over 100 countries. He also emphasized that in war torn areas, India has ensured safe evacuations for citizens and foreign students.

Mr. Dhankhar expressed pride at the country being the oldest and most vibrant democracy. He asserted that no other country in the world has a constitutionally structured democracy at all levels.

**CB/BHANU/DIPENDRA/0404**

**SANJIO EP-I**
**13.01.2025**
**PREZ - ODISHA COOPERATIVE**

President Droupadi Murmu has said that livestock plays an important role in the rural economy and rural household income. The President said this while virtually inaugurating Cow Induction, Giftmilk and Market support for Odisha State Cooperative Milk Producers' Federation (OMFED) initiatives of the National Dairy Development Board from Rashtrapati Bhavan today. She said, India has a diverse range of livestock breeds and all those breeds have contributed to the rich agricultural heritage of the country. President Murmu highlighted that several measures and policy efforts have been taken by the government for breed development and genetic upgradation of livestock. The President said that by paying attention to both the number and health of animals, the quality of food products and other products obtained from animals including milk will improve.

**<><>DIPENDRA/1922**

**SANJIO:NIR** **EP-I** **13.01.2025**

**I&B-EXHIBITION**

A digital exhibition organised by the Ministry of Information and Broadcasting was inaugurated today at exhibition complex on Triveni Marg in Prayagraj. The exhibition is based on 'Public Welfare through Public Participation' and the achievements, programs, policies and schemes of the Government of India in the last decade. Thousands of people throng the exhibition on the very first day today. The Digital exhibition organized at the Triveni Path exhibition premises will remain open free of charge for public observation till 26th February. In addition to the digital exhibition, more than 200 Folk and classical programs from different regions of Uttar Pradesh are also being showcased at various venues through a series of attractive cultural programmes.

<><>**ANUPAM/ANAND/PRAYAGRAJ/2019 Hrs**

**SANJIO** **EP-I**
**13.01.2025**

**INDIA - BANGLADESH**

The Bangladesh Acting High Commissioner to India, Md. Nural Islam was today summoned by Ministry of External Affairs in New Delhi. During the meeting, it was conveyed that with regard to security measures at the border, including on fencing, India observed all protocols and agreements between the two governments. The Ministry said, India conveyed its expectation that all earlier understandings will be implemented by Bangladesh and that there will a cooperative approach to combating cross-border crimes. India has also reiterated its commitment to ensuring a crime-free border by effectively addressing the challenges of cross-border criminal activities, smuggling, movement of criminals and trafficking. It said, barbed wire fencing, border lighting, installation of technical devices and cattle fences are measures for securing the border.

**<><>DIPENDRA/1930**

**SHUKLA** **MP-I**
**14.01.2025**

**NET EXAM - POSTPONED**

National Testing Agency (NTA) has postponed the UGC NET December 2024 exam which was scheduled for tomorrow. In a statement,

the NTA said, it has received representations to postpone the UGC NET examination on account of Pongal, Makar Sankranti and other festivals on 15th January. The new date of exam will be announced later. NTA said, the examination scheduled on 16th January will be conducted as per earlier schedule.

**CB/DIPENDRA/0552**

**SHUKLA MP-I 14.01.2025**

**KERALA - MAKARAVILAKKU**

In Kerala, elaborate security arrangements have been put in place for the Makaravilakku festival at Sabarimala Hill Shrine today. Kerala police have deployed over 5000 security personnel spread across Sannidhanam, Pampa, and Nilakkal. Apart from police, the personnel of the fire and rescue department, NDRF have also been deployed at vantage points for the "Makara Jyothi" darshan which is expected to be viewed by over 2.5 lakh devotees.

**SHUKLA MP-I**

**14.01.2025**

**PM-AYUSHMAN BHARAT**

Prime Minister Narendra Modi has congratulated the people of Odisha over the implementation of Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana. In a social media post, Mr Modi said that the scheme will ensure the highest-quality healthcare at affordable rates. He noted that the scheme will particularly benefit the Nari Shakti and the elderly of Odisha.

**CB/BHANU/DIPENDRA/0418**

**SANJIO EP-I**

**13.01.2025**

**PM - PONGAL CELEBRATION**

Prime Minister Narendra Modi today participated in Pongal celebrations at the residence of Union Minister G Kishan Reddy in New Delhi. Mr Modi also witnessed cultural programme. During the celebration, ace badminton player P V Sindhu and actor Chiranjeevi also attended the celebrations.

In a social media post, Mr Modi said, people across the country celebrate Sankranti and Pongal with great fervour. He said, it is a celebration of gratitude, abundance and renewal, deeply rooted in the

agricultural traditions of our culture.

**<><>DIPENDRA/2005**

**SHUKLA MP-II**

**14.01.2025**

**JAISHANKAR INDO SPANISH**

External Affairs Minister Dr S Jaishankar held talks with Spanish Foreign Affairs Minister José Manuel Albares in Madrid yesterday. In a social media post, Dr Jaishankar said, he had a productive conversation on bilateral partnership including in trade, investment, defense, security, urban development, railways among others took place during the meeting. The Minister added that India appreciates Spain as a votary for stronger India-EU ties and a reliable Mediterranean partner.

Dr Jaishankar noted that both the countries signed agreements on sports and sustainable urban development. He also said that the exchanges throughout this year will strengthen Indo-Spanish ties and create new momentum for cooperation.

**CB/BHANU/ADARSH/0430**

**SHUKLA MP-I**

**14.01.2025**

**PREZ SINGAPORE - INDIA**

President of Singapore Tharman Shanmugaratnam will be on a five day visit to India beginning today. He will be accompanied by a high-level delegation, including Ministers, Members of Parliament and officials. This will be his first visit to India as the President of Singapore.

During his visit, President Tharman will hold discussions with President Droupadi Murmu, who will also host a banquet in his honour. Prime Minister Narendra Modi will meet with the President of Singapore. President Tharman will also visit Odisha from 17 to 18th of this month.

India and Singapore have extensive cooperation based on a long tradition of friendship, trust and mutual respect. President Tharman's visit is expected to provide further momentum to bilateral relations between the two nation. The State Visit will also mark the beginning of the celebrations of the 60th anniversary of establishment of diplomatic relations between India and Singapore.

CB/**DIPENDRA/0410**